ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 9: ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో పాల్గొని పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. ముందుగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచొద్దని ఆదేశించారు. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాన్ని ఫిర్యాదుదారుడికి తెలిపి రాష్ట్ర స్థాయికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో

అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజన్, డీఆర్ఓ రాజ్యలక్ష్మి, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, సెప్టెంబర్ 9 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం తన చాంబర్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం పలు పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. సుమారు 35 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో పని చేస్తున్న 26 మంది హోంగార్డులకు, వారి పిల్లల్లో చదువులో ప్రతిభ కనబర్చిన వారికి మెరిట్ స్కాలర్‌షిప్‌లు, వారి పిల్లల వివాహానికి ఆర్థిక సాయాన్ని ఎస్పీ అందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పవర్‌ప్లాంట్‌లో భద్రతా వైఫల్యం వల్లే దొంగతనాలు

- అధికారులపై ఎమ్మెల్యే బీఎల్ఆర్ ఆగ్రహం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, సెప్టెంబర్ 9: యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో భద్రతా వైఫల్యం వల్లే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి అన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో జరుగుతున్న దొంగతనాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. సోమవారం ప్లాంటును సందర్శించి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్‌ప్లాంట్‌లో చోరీలను అరికట్టడంలో భద్రతా అధికారులు విఫలమవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజలకు సంబంధించినవని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ప్లాంట్ ఎస్ఈ సమ్మయ్య, జెన్‌కో అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యపై పట్టు సాధించాలి

మిర్యాలగూడ : ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించడం ద్వారా ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు సుమన్‌బోత్ర, కళాశాల చైర్మన్ ఎండీ.మహమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్ ఎజాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలను రూపుమాపాలి

- డీఎస్పీ శివరాంరెడ్డి

నాంపల్లి : విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 9: సామాజిక రుగ్మతల నివారణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి కోరారు. సోమవారం నల్లగొండ మండలం అన్నారెడ్డి గూడలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో మిషన్ పరివర్తన్‌లో భాగంగా డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సత్ప్రవర్తతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంజీయూ సహాయ సంచాలకుడు డాక్టర్ లక్ష్మల మధు, రూరల్ ఎస్ఐ సైదాబాబు, కళాశాల ప్రిన్సిపాల్ మహేశ్, బడిగల శ్రవణ్ పాల్గొన్నారు.

నాంపల్లి : మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఎస్ఐ శోభన్ బాబు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి నివారణే లక్ష్యంగా పోలీసుశాఖ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పోలీస్ కళా బృందం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత

పెద్దవూర, సెప్టెంబర్ 9: మండలంలోని పిన్నవూర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత తేరా వెంకట్‌రెడ్డి రూ.10వేల విలువైన స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. సోమవారం ఎంఈఓ తరి రాములు వీటిని పిల్లలకు అందించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోలి కృష్ణయ్య, కోటేశ్, సీఆర్‌పీ వెంకటయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

ప్రజాకవి కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్
- జిల్లా వ్యాప్తంగా కాళోజీ జయంతి వేడుకలు

నల్లగొండ/చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 9 : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జీవితం స్ఫూర్తిదాయకమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం దేవరకొండ పట్టణంలో కార్యక్రమంలో ఆయన పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజీ తన రచనల ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ డిండి మండల అధ్యక్షుడు రాగి నేని వెంకటేశ్వర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ సుభాశ్‌గౌడ్, నాయకులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, గాజుల రాజేశ్, వేముల రాజు, మోహన్, బొడ్డుపల్లి కృష్ణ, ఇద్దయ్య, జానిబాబా, శ్రీను, చంద్రమౌళి, పొట్ట మధు పాల్గొన్నారు.

దేవరకొండ : కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నార్కట్‌పల్లి : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, అధికారులు

జిల్లా వ్యాప్తంగా కాళోజీకి నివాళి

కాళోజీ జయంతి వేడుకలను నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాషాభివృద్ధికి, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన సేవలను కొనియాడారు.

కొండమల్లేపల్లి : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రాంరెడ్డి, అధికారులు

మిర్యాలగూడ : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్

మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

కట్టంగూర్ : కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్, అధికారులు

చిట్యాల : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది

నందికొండ : మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమిషనర్ శ్రీనివాస్

త్రిపురారం : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ విజయకుమారి, అధికారులు

రామగిరి : చర్లపల్లిలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో కాళోజీ చిత్రపటానికి నివాళులు

నల్లగొండరూరల్ : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, అధికారులు

కనగల్ : కాళోజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తాసీల్దార్ పద్మ, అధికారులు, సిబ్బంది

కొండమల్లేపల్లి : జడ్పీ ఉన్నత పాఠశాలలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నకిరేకల్ : కవి మునాసు వెంకట్‌ను సన్మానిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, అధ్యాపకులు

సత్యనారాయణ మృతికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి సంతాపం

సరిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

హాలియా, సెప్టెంబర్ 9 : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన గోపిశెట్టి సత్యనారాయణ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి, నాయకుడు అల్లి పెద్దిరాజు ఉన్నారు.

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని గర్కనట్‌తండాకు చెందిన బనావత్ సరిత విద్యుదాఘాతంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లి సరిత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట అల్లి పెద్దిరాజుయాదవ్, దేశబాలూనాయక్, బిచ్చానాయక్, రంగసాయినాయక్, స్వామినాయక్, కిశోర్‌నాయక్, రవీంద్ర ఉన్నారు.

అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

చిట్యాల, సెప్టెంబర్ 9 : మండలంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సోమవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జడ్పీ హెచ్ఎస్‌లో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో పి.సైదానాయక్, సీహెచ్ వెంకటనర్సింహ, పి.వెంకట్‌రావు, కైసర్ సబియా, బి.బాలయ్య, పి.కరుణాకర్‌తో పాటు మండల స్థాయిలో ఎంపికైన జి.మాధవి, బి.మధుమతి, సీహెచ్ అజిత, కె.కరుణ, ఎండీ నయీమొద్దీన్, ఎ.నాగయ్య, బి.గోపాల్‌రెడ్డి, జె.మంజుల, జి.సరిత, పి.శ్రీలత, ఎం.అరుణకుమారి, ఎం.శ్రీధర్, బి.శ్రీనివాసులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు కె.సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కె. శ్రీనివాస్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు బి. భిక్షపతి పాల్గొన్నారు.

అలుగు పోస్తున్న నల్లచౌట చెరువు

అలుగు పోస్తున్న నిడమనూరు చెరువు

నిడమనూరు, సెప్టెంబర్ 9 : ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు పూర్తి స్థాయిలో నిండి అలుగు పోస్తున్నది. సుమారు సంవత్సర కాలంగా బోసిపోయి కనిపించిన చెరువు వర్షాలతో తిరిగి జలకళను సంతరించుకుంది.

వరద ఉధృతికి కొట్టుకుపోయిన కోళ్ల వ్యాన్

వ్యాన్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్న స్థానికులు

చందంపేట, సెప్టెంబర్ 9 : ఇటీవల కురిసిన వర్షాలకు చందంపేట మండలం బొల్లారం పట్టి గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి తెగిపోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వర ఉధృతి ఇంకా కొనసాగుతున్నది. సోమవారం దేవరకొండ నుంచి కోళ్ల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ డ్రైవర్ నీటి ప్రవాహాన్ని అంచనా వేయలేక ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా వరద నీటి చిక్కుకుపోయాడు. స్థానికులు వ్యాన్‌లోంచి డ్రైవర్‌ను, కోళ్లను బయటికి తీశారు. వ్యాన్ మాత్రం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది.

ఏకేబీఆర్ కాల్వలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్ 9 : ఏకేబీఆర్ రిజర్వాయర్ కింద ప్రధాన కాల్వలో ఆదివారం చేపల వేటకు వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమైంది. దేవరకొండకు చెందిన మహ్మద్ జుబేర్ (47) తన స్నేహితుడితో కలిసి ప్రధాన కాల్వ గేట్ల వద్ద చేపలు పడుతుండగా ప్రమాద వశాత్తు కాలు జారి కాల్వలో పడిపోయాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని గాలింపు చేపట్టారు. ప్రధాన కాల్వకు నీటి విడుదలను నిలిపివేసి గాలించడంతో ప్రధాన కాల్వలో మృతదేహం లభించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కొబ్బరికాయల వేలం ఆదాయం రూ.60లక్షలు

నార్కట్‌పల్లి సెప్టెంబర్ 9 : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ ఆర్చి నుంచి చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో కొబ్బరి కాయలు అమ్ముకునేందుకు సోమవారం వేలం పాటను నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేలంలో అదే గ్రామానికి చెందిన కల్లూరి శ్రీను రూ. 60 లక్షలకు పాట పాడి దక్కించుకున్నట్లు తాసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు.

నేడు పాఠశాలల్లో నాస్ పరీక్ష

రామగిరి, సెప్టెంబర్ 9: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లోని సామర్థ్యాలను వెలికి తీసేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించే నాస్(నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) నమూనా పరీక్ష-1ను జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించాలని డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష అనంతరం ఫలితాలను వెంటనే విద్యాశాఖకు అందజేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఈ పరీక్షను నవంబర్ 19న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంఈఓలు నోడల్ అధికారులు ప్రధానోపాధ్యాయులు పరీక్షను పర్యవేక్షణ చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కట్టంగూర్, సెప్టెంబర్ 9 : కట్టంగూర్ శివారులోని ఎస్ఎల్‌బీసీ కాల్వ వద్ద 65వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిటిపాముల గ్రామానికి చెందిన గండమల్ల మధు(25) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధు చిట్యాలలోని ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో బైక్‌పై తాను పని చేసే ఆఫీసుకు బయల్దేరాడు. కట్టంగూర్ శివారులోని శివాలయం వద్ద ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో కింద పడిపోయిన మధుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సోమవారం మృతుడి తండ్రి నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ ఆస్పత్రికి వెళ్లి మధు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 9 : గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవరకొండలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. నాణ్యత విషయంలో అధికారులు రాజీ పడొద్దని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ రామచంద్రరెడ్డి, డీఈలు లింగారెడ్డి, జీవన్‌సింగ్, ఆర్‌అండ్‌బీ డీఈ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ డీఈ సత్యనాదం, ఏఈలు పాల్గొన్నారు.

బొలెరోను ఢీకొన్న డీసీఎం.. ఇద్దరి మృతి

- మరొకరికి తీవ్రగాయాలు

దామరచర్ల, సెప్టెంబర్ 9: బొలెరోను డీసీఎం ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం గ్రామ శివారులో నార్కట్‌పల్లి అద్దంకి ప్రధాన రహదారి వెంట టాటా నెట్‌వర్క్ కేబుల్ పనులు జరుగుతున్నాయి. దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన పంటాల ఆదిత్య(21), దేవరకొండకు చెందిన మహ్మద్ రిజ్వాన్ బొలెరో వాహనాన్ని రోడ్డు వెంట నిలిపి పనులు చేస్తున్నారు. మిర్యాలగూడ నుంచి గుంటూరుకు పత్తిలోడ్‌తో వెళ్తున్న డీసీఎం డ్రైవర్ వాహనాన్ని అతి వేగంగా నడుపుతూ బోలేరోను ఢీకొట్టాడు. దాంతో రెండు వాహనాలు పల్టీ కొట్టాయి. ఆ సమయంలో బొలేరో పక్కనే నిల్చొని పనులు చేస్తున్న ఆదిత్య అక్కడికక్కడే మృతి చెందగా.. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వాహనంలో ఉన్న జాషువాకు కూడా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో మిర్యాలగూడ దవాఖానాకు తరలించారు. మృతుడు ఆదిత్య తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

మహిళలకు కుట్టుమిషన్లు అందిస్తున్న దాతలు

తిప్పర్తి, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని మాతృ మహిళా మండలి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రముఖ వ్యాపారవేత్త వీరవెల్లి నళినీ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి సతిమణి శ్వేతారెడ్డి ఉచితంగా కుట్టు మిషన్లను అందించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, మాతృ మహిళా మండలి అధ్యక్షురాలు విజయలక్ష్మి, ట్రైనర్ సంతోషీ మాజీ సర్పంచులు రొట్టెల రమేశ్, జాకంటి మోషు, పోకల సతీశ్, మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక

నందికొండ : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్

దామరచర్ల, సెప్టెంబర్ 9: ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ ఖోఖో బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు సోమవారం స్థానిక బాలికల గురుకులంలో జరిగాయి. పోటీలను ఖోఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి 150 మంది బాలికలు, 200 మంది బాలురు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 13, 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు జిల్లా తరపున పంపిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నూకల నాగేశ్వర్‌రావు, పి. రమేశ్‌రెడ్డి, విజయ్, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, అంజి, కోచ్ స్వాతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బీసీ గురుకుల విద్యార్థులు

నందికొండ, సెప్టెంబర్ 9 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 14 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఆదివారం దామచర్ల బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన ఎంపిక పోటీల్లో తమ గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అండర్ -14 బాలుర విభాగంలో నరేందర్, అరవింద్, కార్తీక్, అజయ్ ఎంపికవగా వీరు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో జిల్లా తరపున ఆడనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏటీపీ గాయత్రి, పీడీ విజయ్, పీఈటీలు అరుణ్, నరసింహ పాల్గొన్నారు.